
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..






Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 35 హైదరాబాద్ 26 శనివారం, అక్టోబర్ 2024 పేజీలు: 8 రూ.3/-




# సిరిసిల్ల నేతకు ఉరేయవద్దు

## పవర్‌లూమ్‌కు ఛార్జీలు పెంచవద్దు

### పెద్ద పరిశ్రమలగాటన చేనేతను చేర్చవద్దు

### ఇఆర్‌సి విచారణలో స్పష్టంచేసిన కెటిఆర్



**రాజన్నసిరిసిల్ల,అక్టోబర్25(తెలంగాణ వీణ):**

సిరిసిల్లలో నేతన్నల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పదేళ్ళు బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాం వంటి ఆర్డర్ ఇక్కడి నేతన్నలకు ఇచ్చామని గుర్తుచేశారు. వర్కర్ టూ ఓనర్ పథకం కోసం దాదాపు రూ. 400 కోట్లు ఖర్చు చేశామని.. అప్పెరల్, టెక్స్ టైల్ పార్క్ లను బలోపేతం చేశామని.. మరమగ్గాలను మోడ్రనైజేషన్ చేశామని తెలిపారు. గత పదేళ్లలో సిరిసిల్లలో ఆత్మహత్యలు ఆగిపోయాయని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 10 మందికి పైగా నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో 10 హెచ్ పీ ల వరకు మాత్రమే సబ్సిడీ ఉందని.. దాన్ని 30 హెచ్ పీ వరకు పెంచాలని కోరారు.

వివరాలు 2లో

# ఆదిత్య థాకరేపై మిలింద్ దేవ్‌రా

**మహారాష్ట్ర (తెలంగాణ వీణ) అక్టోబర్ 25 :**



మహారాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే తనయుడు ఆదిత్య థాకరేపై రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవ్‌రాను బరిలో దించాలని సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన పార్టీ నిర్ణయించింది. ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీ అభ్యర్థిగా ఆదిత్య థాకరే నామినేషన్ దాఖలు చేసిన మరుసటి రోజే ఏక్‌నాథ్ షిండే పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. మిలింద్ దేవ్‌రా దక్షిణ ముంబై నుంచి ఇప్పటికే మూడు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏక్‌నాథ్ షిండే వర్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలను మిలింద్ దేవ్‌రాకు అప్పగించారు.

వివరాలు 2లో

# జీవన్ రెడ్డి ఆవేదన అర్థమయ్యింది

### ఆయనకు అండగా నేనున్నాను: జగ్గారెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ వీణ)**

:జీవన్‌రెడ్డి ఒంటరి కాదు.. సమయం వచ్చినప్పుడు జగ్గారెడ్డి అండగా ఉంటారని స్పష్టం చేశారు. జీవన్‌రెడ్డి రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్‌లోనే కొనసాగిందని, ఆయనకు అడుగడుగునా కష్టాలు ఎదురవుతున్నాయని ్గఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో





# నరేంద్రమోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశం

## పలు అంశాలపై సుదీర్ఘ చర్చ

**న్యూఢిల్లీ 25 (తెలంగాణ వీణ) :**

వివరాలు 2లో

భారత ప్రధాని నరేంద్రమోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించేందుకు గాను శుక్రవారం వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇందులో భాగంగానే ఇరు దేశాల మధ్య పలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు.


### దగ్గర పడుతున్న అమెరికా

# అధ్యక్ష ఎన్నికలు

### కమలా గెలిస్తే చైనా ఆడేసుకుంటుందన్న ట్రంప్

**వాషింగ్టన్,అక్టోబర్25(తెలంగాణ వీణ):**






అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నవేళ అధ్యక్ష అభ్యర్థుల ప్రచారం మరింత జోరందుకుంది. ఓటర్లను ఆకట్టుకోవడం కోసం హామీలతో పాటు పరస్పర విమర్శలతో ప్రచారం అంతకంతకూ వేడెక్కుతోంది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షురాలు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ పై రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆమె అధికారంలోకి వస్తే చైనా ఆడేసుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా ట్రంప్ ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివరాలు 2లో

## మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్

# అభివృద్ధి


- ప్రజాస్వామ్యం పై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..?
- హైదరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- వీటిని అడ్డుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి
- సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ వీణ):**

మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోంది. కానీ గాంధీ వారసులుగా అంతర్జాతీయ స్థాయిలో బాపూ ఘాట్‌ను అభివృద్ధి చేసి తీరుతాం. కానీ బీజేపీ, బీఆర్ఎస్ వీటిని ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. సదరన్ రైజింగ్ సమ్మిట్ లో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారు. గాంధీ ఐడియాలజీ కేంద్రం గా బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా నగరంలోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తాం. దేశం మొత్తం మాట్లాడుకుంటున్న సర్దార్ పటేల్ విగ్రహం తరహాలో హైదరాబాద్ లోని బాపూ ఘాట్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అన్నారు. తెలంగాణలో ఫాంహౌస్ పాలిటిక్స్ చేస్తున్నారని, దేశంలో ఎక్కడైనా ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా ఉన్నారా..అని ప్రశ్నించారు.


వివరాలు 2లో



### సరైకెల్లాలో బీజేపీ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్

# నామినేషన్ దాఖలు

**జార్ఖండ్ (తెలంగాణ వీణ) అక్టోబర్ 25 :**



మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ సరైకెల్లా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఉదయం పార్టీ స్థానిక నేతలతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లిన చంపాయ్ సోరెన్.. రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు. జార్ఖండ్‌లోకి బంగ్లాదేశీ చొరబాటుదారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని, ఈ నేపథ్యంలో కేవలం బీజేపీ మాత్రమే స్థానికులకు, రాష్ట్రంలోని గిరిజనులకు న్యాయం చేయగలదని సోరెన్ అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 81 సీట్లలో విజయం సాధించబోతున్నదని ఆయన జోస్యం చెప్పారు. కేవలం జార?ండ్‌లోనేగాక, దేశమంతటా బీజేపీ హవా నడుస్తున్నదని అన్నారు. బీజేపీ ప్రభంజనాన్ని అడ్డుకోవడం ఎవరి తరంకాదని ఆయన వ్యాఖ్యానించారు.

### సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న

# ప్రమాణం

### ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా

**న్యూఢిల్లీ,అక్టోబర్25(తెలంగాణ వీణ):**



భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలం ఆరు నెలలు మాత్రమే పదవిలో కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు.

### మంత్రి కొండా సురేఖకు

# కోర్టు మొట్టికాయ

### ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ వీణ):**



మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది.

వివరాలు 2లో

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## సమగ్ర వ్యవసాయ విధానమే శరణ్యం !

ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడం వదిలేసి కేవలం ఉచిత పథకాలతో వారిని బుట్టలో వేసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. సమగ్ర వ్యవసాయ విధానాలు రూపొందించడంలో పాలకులు ఎప్పటి కప్పుడు విఫలం అవుతూనే ఉన్నారు. ఇలా ఎన్నాళ్లు చేసిన ప్రయోజనం శూన్యమని తేలింది. రైతుబంధు, రైతు రుణమాఫీ అన్నది కేవలంతాతా÷–కాలిక లేపనం తప్ప మరోటి కాదు. ఇలా చేస్తూ పోతే ఖజానా గుల్లవ్వడం తప్ప రైతులు బాగు పడరు. అలా బాగుపడివుంటే ఈ పాటికి రాజులయ్యేవారు. అలా కాకుండా నిపుణులతో చర్చించి వారి సమస్యలను ఎజెండా చేసుకుని ముందుకు సాగాలి. నిజానికి రైతులకు కావాల్సింది ఇలాంటి తాయిలాలు కావని గుర్తించాలి. ముందుగా సాగునీట సమస్యను పరిష్కరించాలి. నీరు అందుబాటులో లేకుంటే కమ్యూనిటీ బోర్ల ద్వారా నీటిని అందించాలి. చెరువులు, కుంటలను బాగు చేయాలి. కాలువలను మరమ్మత్తులు చేయాలి. నదుల నుంచి నీరు చెరువల్లోకి వచ్చేలా చేయాలి. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలి. ఇకపోతే ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. ఏ పంటలు వేయాలో..ఏ భూమిలో ఏ పంటలు పండిస్తే మంచిదో ముందే తెలియచేయాలి. రైతులను కమిటీలుగా ఏర్పాటు చేసి వారు సమిష్టి వ్యవసాయం దిశగా అడుగులు వేసేలా చేయాలి. వారు వేసే పంటలను సకాలంలో మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేయాలి. లేదా అందుకు తగ్గట్లుగా మార్కెట్‌ను కల్పించాలి. పంటలకు అవసరమైన రుణాలను తక్కువ వడ్డీలకు లేదా వడ్ఈలేని రుణాలను అందించాలి. ఉచిత కరెంట్‌ను కూడా అవసరమైన మేరకు మాత్రమే వినియోగించేలా నియంత్రణ చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం అందించేలా బీమా సదుపాయం కల్పించాలి. ఇవన్నీచేయడం ద్వారా రైతులను ఆదుకోవచ్చు. అభివృద్ధి చేయవచ్చు. ఇప్పుడు వ్యవసాయానికి చేస్తున్న ఖర్చులను విభజిస్తే ఇవన్నీ సాకారం అవుతాయి. అలాగే పంటలు పండించే రైతులకు దీని ద్వారా నేరుగా మేలు జరుగుతుంది. పంటలు వేయని, పండిచని రైతులకు ఇవన్నీ వర్తించకుండా చూడాలి. నిజమైన రైతులకు ప్రయోజాలను కల్పించిన వారం అవుతాం. కానీ ఓటు బ్యాంక్‌కు అలవాటు పడ్డ పాలకులు, ఎంతసేపు రైతుబంధు, రుణమాఫీ అంటూ గోల చేస్తున్నారు. ఉచితవిద్యుత్, రైతుబంధు ద్వారా పంట పెట్టుబడి, సాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నా రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. పంటల కోసం తెగ అప్పులు చేసి, ఆ తరవాత తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యకు పాల్పడిన ఒక్కో రైతుకు సగటున రూ.3 నుంచి రూ. నాలుగున్నర లక్షల అప్పు, 5 ఎకరాల్లోపు భూములు ఉన్నట్లు గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల్లో 92శాతం మంది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్‌బీమా యోజనలో చేరలేదని తెలుస్తోంది. 47శాతం మంది రైతులు ఆత్మహత్యలు అప్పుల వల్లనే చేసుకుంటున్నట్లు ఎన్‌ఐఆర్‌డీపీఆర్ గుర్తించింది. రైతుల ఆదాయం తగ్గిపోయిందని, వేలల్లో ఆదాయం ఉంటే లక్షల్లో అప్పులు ఉండడం వల్లనే ఒత్తిడిలు భరించలేక అప్పుల పాలవుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలు జరుగు తున్నట్లు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ గుర్తించింది. నవంబర్, ఏప్రిల్, మే నెలల్లో ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రుణ మాఫీలు సరిగా జరగకపోవడం, దీనిపై సరైన నిర్ణయం లేకపోవడం వల్ల రైతుల్లో తీవ్రమైన అసంతృప్తి, ఆందోళన నెలకొంటుంది. దీనికి తోడు జిల్లాల్లో కౌలు రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కౌలు రైతుల్లో సగం మంది అప్పులపాలై ఆందోళన చెందుతున్నారు. వీరికి కనీసం రైతుబంధు లాంటి స్కీములు కూడా అమలు చేయకపోవడం వల్ల వారు అసంతృప్తితో ఉన్నారు. సాగుభూమి ఎప్పటికప్పుడు

తగ్గిపోవడం, కమతాలు చిన్నవిగా ఉండడం, వ్యవసాయంపై ప్రభావం చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. సాగు చేస్తున్న పంటలకు ఆశించిన ధరలు రాకపోవడం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయి. రైతుల అవసరాల మేరకు బ్యాంకులు రుణాలు అందించడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. తీరా అప్పులు తీర్చలేక వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వ రుణమాఫీ పథకం అమలు చేస్తున్నప్పటికీ విడతల వారీగా బ్యాంకుల్లో జమ చేయడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. 55 నుంచి 60 శాతం మంది రైతులు బ్యాంకుల నిబంధనలు భరించలేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అత్యధిక వడ్డీలు చెల్లించి అప్పులను తీసుకుంటున్న దాఖలాలున్నాయి. ఇకపోతే ధాన్యం కొనుగోళ్లు ఒక ఎత్తయితే తడిసిన ధాన్యం కొనడం మరో ఎత్తు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబోమంటున్నా..పాలకులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ధాన్యం తడవడంతో పాటు పంటలు చాలావరకు నీటమునుగుతున్నాయి. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం సకాలంలో రంగంలోకి దిగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబో మంటున్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లు చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నా ఆదుకునే వారు,సమాధానం చెప్పడం లేదు. ధాన్యం కొనుగోళ్లలో శ్రద్ద చూపని పాలకులు కిలో రూపాయి బియ్యం విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం పక్కదారి పడుతోంది. రూపాయికి కొత్తిమీర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించకుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకలి. నిజానికి ఈ డబ్బులతో రైతుల వద్ద ఉన్న ధాన్యం కొంటే కొంత ఊరట కలిగేది. ధాన్యం కొనడం వల్ల ఎంత ఖర్చవుతుందో అంత లెక్క కట్టి ఆ మేరకు బియ్యం పథకం ధరలను పెంచాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. ఈ క్రమంలో సమగ్రవ్యవసాయ విధానంపై కసరత్తు చేయాలి. వ్యవసాయరంగ నిపుణులను, అనుభవమున్న రైతులను సమీకరించి సమగ్రంగా చర్చించాలి. అప్పుడే వ్యవసాయాన్ని పండగ చేయవచ్చు.

## నరేంద్రమోదీతో జర్మన్ ఛాన్స్‌లర్ ఒలాఫ్ స్కోల్జ్ సమావేశం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా రక్షణ, వాణిజ్యం, స్వచ్ఛ ఇంధన రంగాలపై ఇరువురు నేతలు విస్తృత స్థాయిలో చర్చలు జరపున్నట్లు తెలుస్తోంది. 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్‌లో పాల్గొనేందుకు జర్మనీ ఛాన్స్‌లర్ గురువారం భారత్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీకి వచ్చారు. గురువారం అర్ధరాత్రి వచ్చిన ఛాన్సలర్‌ను రాష్ట్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిత్యానంద రాయ్ కలుసుకున్నారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు స్కోల్జ్ అక్టోబర్ 24 నుంచి 26 వరకు భారత్‌లో అధికారికంగా పర్యటిస్తారని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మెరుగైన భద్రత, రక్షణ సహకారంతో పాటు ఆర్థిక సహకారం.. స్థిరమైన అభివృద్ధి భాగస్వామ్యంపై ఇరువురు నేతలు చర్చించనున్నారని తెలుస్తోంది. అదే విధంగా శుక్రవారం ఢిల్లీలో జరగనున్న 18వ ఆసియా పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ సమ్మిట్‌లో ఇరువురు నేతలు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జర్మనీతో పాటు ఇతర దేశాలకు చెందిన వ్యాపారులు, అధికారులు, రాజకీయ ప్రతినిధులు పాల్గొననున్నారు. అనంతరం జర్మీ ఛాన్సలర్ గోవాకు వెళ్లనున్నారు. భారత్, జర్మనీలు 2000 నుంచి వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగిఉన్నట్లు భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

## సిరిసిల్లనేతకు ఉరేయవద్దు

మొదటి పేజీ తరువాయి

సిరిసిల్లను మరో తిరుపూర్ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నం చేసిందని చెప్పారు. కానీ ఇప్పుడున్న ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వటం లేదని అన్నారు. వారికి ఆర్డర్లు వచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని ఈఆర్సీ ఛైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. మానవీయ కోణంలో ఆలోచించి ఇక్కడ ఉన్న 10 హెచ్ పీ సబ్సిడీని 30 హెచ్ పీ ల పెంచాలని కోరారు. మొత్తంగా ప్రజలపై 18 వేల కోట్ల భారాన్ని మోపాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. అదే విధంగా డిస్కంల ప్రతిపాదనలను తిరస్కరించాలని ఈఆర్సీకి విజ్ఞప్తి చేశారు. సెస్‌ను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మీ తరపున సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి బహిరంగ విచారణను మా సిరిసిల్లలో నిర్వహించినందుకు ఈఆర్సీ ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క సెస్ పరిధిలోనే తీసుకుంటే లక్షా 20 వేలకు పైగా కనెక్షన్లు ఉంటే 75 వేల కనెక్షన్ల వరకు ఎండకాలంలో 300 యూనిట్లకు పైగా వాడుతున్నారని కేటీఆర్ తెలిపారు. కరెంట్ వినియోగమనేది గతంతో పోల్చితే చాలా వరకు పెరిగిందని పేర్కొన్నారు. గత పదేండ్లు స్వర్ణయుగంలా నడిచిందని, ఈ పది నెలల నుంచి దినమొక యుగంలా ఉందని చెప్పారు. తమ హయాంలో రైతులపై రూపాయి భారం పడలేదని తెలిపారు. అన్నదాతలకు ఉచితంగా విద్యుత్ అందించామని వెల్లడించారు. ప్రజలపై కరెంటు భారం మోపడం సరికాదన్నారు. సిరిసిల్ల నేతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని చెప్పారు. అన్నిరకాల పరిశ్రమలకు ఇచ్చే విద్యుత్‌ను ఒకే గాటున కట్టడం కరికాదని చెప్పారు. చార్జీల పెంపుతో కుటీర పరిశ్రమలపై భారం పడుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. ఉచిత విద్యుత్ పేరుతో ఉన్న విద్యుత్‌ను ఊడగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చార్జీల పెంపును అడ్డుకుంటామని, ప్రజా పోరాటానికి వెనుకాడమన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరిచేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నదని విమర్శించారు. అదానీ, అంబానీలకు.. సిరిసిల్ల నేతన్నలకు ఒకే కేటగిరి ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

## ఆదిత్య థాకరేపై మిలింద్ దేవ్‌రా

మొదటి పేజీ తరువాయి

అక్కడ ఆయన సమర్థంగా పనిచేయడంతో వర్లి ఆదిత్య థాకరే సొంత నియోజకవర్గం అయినప్పటికీ అక్కడ ఉద్ధవ్ థాకరే వర్గం శివసేనకు కేవలం 6,500 మెజారిటీ మాత్రమే వచ్చింది. ఇప్పుడు వర్లీలో ఆదిత్య థాకరే, మిలింద్ దేవ్‌రా మధ్య మాత్రమే పోటీలేదు. అక్కడ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన కూడా నియోజకవర్గంపై పట్టున్న సందీప్ దేశ్‌పాండేను బరిలో దించింది. కాగా ఆదిత్య థాకరే గురువారం వర్లి అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి కూడా వర్లి ప్రజలు కచ్చితంగా తననే గెలిపిస్తారని ధీమా వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీల మధ్యనే ప్రధాన పోటీ ఉండనుంది.

## కెటిఆర్‌కు జైలు భయం పట్టుకుంది

### పదేళ్ల అక్రమాల భయం కనిపిస్తోంది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ వీణ):



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు కేటీఆర్‌కు జైలు భయం పట్టుకుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. జైలుకు పోవాల్సి వస్తుందన్న టెన్షన్‌లో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తరచూ జైలుకు వెళ్లడానికి సిద్ధమని అంటున్నారని అన్నారు. పదేళ్లలో చేసిన అక్రమాలు బయటకు వస్తాయన్న భయం ఆయనలో కనిపిస్తోంది. మేం ఏం చేయగలమో రెండు ఎన్నికల్లో చేసి చూపించాం. నాలుగు రోజులు ఓపిక పడితే ఇంకా ఏం చేస్తామో మీకే తెలుస్తుంది.పార్టీ మారిన వారు వ్యభిచారులు అయితే ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను మంత్రులు చేసిన వారిని ఏమనాలి? పదేళ్లలో 60 మందికి పైగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేర్చుకున్న మీ తండ్రికి ఏం పేరు పెట్టాలో మీరే చెప్పండి. అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన మిమ్మల్ని ఎన్ని రాళ్లతో కొట్టాలి. కేటీఆర్.. ఎందుకు ఆనాడు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను చేర్చుకున్నావ్. సిరిసిల్లలో అన్నిపార్టీల నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులను భారాసలో చేర్చుకున్నావు. మీరు ఎన్ని చెప్పినా.. తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పట్టించుకోరు‘ అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## వాయు కాలుష్యంపై కేంద్రం కీలక సూచనలు

న్యూఢిల్లీ (తెలంగాణ వీణ) అక్టోబర్ 25 :

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగలబెట్టడానికి తోడు.. పొగ మంచు రాజధాని ప్రాంతాన్ని కమ్మేయడంతో రోజురోజుకూ కాలుష్యం పెరిగిపోతోంది. రాజధానిలో మాత్రమే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. శీతాకాలం, పండుగలు సమీపిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ఈ మేరకు వివిధ రాష్ట్రాల్లోని వైద్య ఆరోగ్య శాఖలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పలు హెచ్చరికలు జారీ చేసింది. వాయు కాలుష్యం తీవ్రతరం అవుతోందని.. ఇది అనారోగ్య పరిస్థితులకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో వాకింగ్‌కు వెళ్లడం, ఆటలు ఆడటం వంటి వాటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలిపింది. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా పంట వ్యర్థాలను తగలపెట్టడం, పండగ సమయంలో బాణాసంచా కాల్చడం వంటివి తగ్గిచడం అతిముఖ్యమైన చర్యలుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రభుత్వ యాప్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి నాణ్యతను పర్యవేక్షించాలని సూచించింది. శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు కాలుష్యానికి దూరంగా ఉండాలని.. అలాంటివారు బహిరంగ ప్రదేశాల్లో తిరగడం తగ్గించాలని పేర్కొంది. ‘వాతావరణ మార్పు మానవులపై ప్రభావం’ జాతీయ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.

## దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

ఈసందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ.. ఒకవేళ కమలాహారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్‌పింగ్ ఎలా వ్యవహరిస్తారని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు బదులిస్తూ.. ’ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారని అంటూ వ్యాఖ్యానించారు. ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్‌ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి చర్చలు కూడా అలాగే ఉంటాయని అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారిమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు.ఈ ఎన్నికల్లో ట్రంప్, హారిస్ మధ్య ఉత్కంఠ పోరు ఉండనున్నట్లు పోల్ సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఈ సర్వేల్లో మొన్నటివరకు హారిస్ ఆధిక్యంలో ఉండగా.. తాజాగా ట్రంప్ కాస్త ముందంజలోకి వచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన సర్వేలో ట్రంప్‌నకు 47శాతం మద్దతు రాగా.. హారిస్‌కు 45శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక, సీఎన్‌బీసీ ఆల్ అమెరికన్ ఎకనమిక్ సర్వేలోనూ ట్రంప్ .. హారిస్ కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నారు. అటు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ట్రంప్, హారిస్ మధ్య పోరు పోటాపోటీగా ఉండనున్నట్లు సర్వేలు అంచనా వేస్తున్నాయి.

## మూసీ పునరుజ్జీవం..బాపూ ఘాట్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

’బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్యాలెస్ పాలిటిక్స్ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారం కోల్పోయినా కేసీఆర్ ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ప్రజల తరఫున గొంతుక అసెంబ్లీలో వినిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంపై మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు.కేసీఆర్ తనని తాను ఓ జమీందార్ గా భావిస్తున్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎక్కువ రోజులు సహించరని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీకి, మాజీ సీఎం కేసీఆర్‌కి తాను ఒకటే మాట చెబుతున్నానని.. నిజంగానే అభివృద్ధి జరగాలని భావిస్తే తనతో మాట్లాడాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని రాజకీయాలు చేయాలని, దాంతో అభివృద్ధికి ఏ ఆటంకాలు ఉండవన్నారు. తెలంగాణలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం వ్యతిరేకిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

మొదటి పేజీ తరువాయి

ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ఎ÷–లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు. కావాలని తనపై నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ చెప్పారు. ఆ వ్యాఖ్యలు టీవీ చానళ్లు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మీడియాలో ప్రసారం అయ్యాయని, ఆ వార్తా కథనాల ద్వారా సాక్షులుగా ఉన్నవారు తీవ్ర కలత చెందారని తెలిపారు. టీవీల్లో, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో, డిజిజల్ మీడియాలో వచ్చిన వార్తాకథనాలకు సంబంధించిన క్లిప్పింగులను ఫిర్యాదు పత్రానికి జోడించినట్టు వివరించారు.

## జీవన్ రెడ్డి ఆవేదన అర్థమయ్యింది

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదనతో కాంగ్రెస్ అగ్రనేతలకు లేఖలు రాయడం, మీడియాలో ఆవేదన వ్యక్తం చేయడంపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. నిన్న జీవన్‌రెడ్డి ఆవేదన మీడియాలో చూసిన తర్వాత చాలా బాధ అనిపించిందని అన్నారు. ఏం జరుగుతుందో తనకు అర్థం కావడం లేదని, ఏం మాట్లాడాలో తెలియడం లేదని.. అందుకే ఏమీ మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు. ఈ వయసులో కూడా ఆయనకు ఈ ఆవేదన ఏంటి అని మనసుకు బాధ కలిగిందన్నారు. జీవన్ రెడ్డికి...ఈ మాత్రమైనా జగ్గారెడ్డి అండగా ఉన్నాడని చెప్పడానికే తన మనసులో మాటని మీడియా ద్వారా తెలియజేస్తున్నట్లు చెప్పారు. తాను ఎవరినీ తప్పుపట్టడం లేదని.. జీవన్‌రెడ్డి ఒంటరి అని అనుకోవద్దని పేర్కొన్నారు. ఎప్పుడూ జనంలో ఉండే జీవన్ రెడ్డిని జగిత్యాల ప్రజలు, సంగారెడ్డిలో తనను ఎందుకు ఓడించారో అర్థం కావడం లేదన్నారు. జీవన్‌రెడ్డి సమస్యను అధిష్టానం గుర్తించి పరిష్కారం చూపాలని... సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలను కోరుతున్నట్లు తెలిపారు.

## సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

మొదటి పేజీ తరువాయి

జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## ఇంద్ర పార్క్ ధర్నాకు బయలుదేరిన బిజెపి నాయకులు జిల్లాకార్యదర్శి మల్లికంటి వీరన్న

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాకలోని బిజెపి నాయకులు మూసీ నది బాధితులకు అండగా స్టేట్ ప్రెసిడెంట్ సెంట్రల్ మినిస్టర్ కిషన్ రెడ్డి గారు తలపెట్టిన ధర్నాకు ఇంద్ర పార్క్ ధర్నాకు బయలుదేరిన బిజెపి నాయకులు జిల్లాకార్యదర్శి మల్లికంటి వీరన్న బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్ పోచయ్య యాదవ్ వేణు యాదవ్ ప్రకాష్ గౌడ్ బిక్షపతి యాదవ్ తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ రాము వర్మ ప్రమోద్ శ్రీనివాస చారి సతీష్ రెడ్డి గోవర్ధన్ బీజేవైఎం నాయకులు ఉపేందర్ యాదవ్ కరుణాకర్ నాయకులు.



## బిజెపి మహాధర్నాకు తరలిన వెళ్లిన బిజెపి కార్పొరేటర్లు

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..**

చేయి చేసిన కీడు మూసి బాధితులకు బిజెపి తోడు మూసి బాధితులకు అండగా ఇంద్ర పార్క్ లో జరిగే బీజేపీ మహా ధర్నాకు నేరేడ్మెట్ నుంచి కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్, బిజెపి నాయకులు ఓం ప్రకాష్, తదితరులు తరలి వెళ్లారు




## అసాంఘిక కార్యకలాపాలు అడ్డాగా మారిన లాడ్జ్ సీజ్ చేసిన పోలీసులు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న లాడ్జ్ సీజ్ చేసిన పోలీసులు.. సీఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి పరిధి పాతగుట్టలో లాడ్జ్ లో ఫ్యామిలీ రూమ్స్ లలో నిబంధనలకు విరుద్ధంగా అసాంఘిక కార్యకలాపాలు అవు ఇస్తూ అద్దె గదులను ఏ ఐడి ప్రూఫ్ లేకుండా ఇతరులకు అడ్డాగా మారిందని సమాచారం మేరకు అద్దె గదుల పై ఆకస్మిక తనిఖీలు చేసి ఫ్యామిలీ లకు ఇవ్వకుండా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న లాడ్జ్ యాజమాన్యం వ్యక్తిని అదుపులోకి తీసుకుని,ఆర్డీఓ ఆదేశాల మేరకు లాడ్జ్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.ఇలాంటి నిర్వాహకం పునరాహుతంకాకుండా చూడాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్ కుమార్ లాడ్జ్ నిర్వాహకులను హెచ్చారు.



## యాదాద్రీశుడి సేవలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి సబిత

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి శ్ కోమటిరెడ్డి సబితారెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు.శుక్రవారం కుటుంబసభ్యులతో స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చిన కోమటిరెడ్డి సబితారెడ్డి.. ప్రధాన ఆలయంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా.. ఆలయ ఈఓ భాస్కర్ రావు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.



# దళితుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి పట్టని కెసిఆర్ కెసిఆర్

**-సమస్యల వలయంలో గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల-30 రోజుల్లో పాలిటెక్నిక్ కళాశాల రూపు రేఖలు మార్చుతాం**

**-గజ్వేల్ అభివృద్ధి పేరుతో జరిగిన విధ్వంసం రాష్ట్ర ప్రజలకు వివరిస్తాం - రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి ఆగ్రహం**

**తెలంగాణ వీణ గజ్వేల్**

దళితులు, దళిత విద్యార్థుల సంక్షేమం పట్టని కేసీఆర్ పదేళ్లు ఫా%శీ%హౌజ్ కే పరిమితం కాగా, అభివృద్ధి పేరిట గజ్వేల్ లో విధ్వంసం సృష్టించినట్లు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ఆగ్రహ%శీ% వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ శివారులోని జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డితో కలిసి తనిఖీ చేయడంతో పాటు ఇక్కడ నెలకొన్న సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులను చూసి కంటతడి పెట్టారు. ఎన్నో ఆశలతో దళిత విద్యార్థులు ఇక్కడి అద్భుత కోర్సులు అభ్యసించేందుకు కళాశాలలో చేరగా, స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ నిర్లక్ష్యంతో ఇక్కడ పరిస్థితి దారుణంగా, అధ్వాన్నంగా తయారై విష సర్పాల మద్య చిమ్మని చీకట్లో మగ్గుతు%శీ%డడం దురదృష్టకరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మినహా ఏ పేద కుటుంబం ఆర్థికంగా బలపడలేదని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కేసిఆర్ కు అప్పగిస్తే రూ 6 లక్షల కోట్ల అప్పులతో, ప్రజలు ఆయన అరాచకాలు భరించలేక తిరిగి కాంగ్రెస్ కు పట్టం కట్టినట్లు తెలిపారు. పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే డంపింగ్ యార్డ్ లో వేసిన కెసిఆర్, దళిత సంఘాలను రెచ్చగొట్టి లిబర్టీ చౌరస్తాలో అంబేద్కర్ చుట్టూ ఉన్న గోడను కూలగొట్టించినట్లు ఆగ్రహం వ్యక్తం



చేశారు. అయితే దళిత వ్యతిరేకిగా కేసీఆర్ అంబేద్కర్ విగ్రహ సుందరీకరణను జీర్ణించుకోలేకపోయినట్లు చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించడమే లక్ష్యంగా కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు కుట్రలు పన్నుతుండగా, ప్రజలు వారి కుట్రపూరిత చర్యలు ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థిగా తాను అభివృద్ధికి కట్టుబడి ఉండగా, 30 రోజుల్లోనే రూపురేఖలు మార్చి ఇక్కడి దళిత విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య, నైపుణ్య శిక్షణా తరగతులు, మెరుగైన వసతులు, పోషక విలువలతో కూడిన భోజనం, క్రీడల అభివృద్ధి, తాగునీటి వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. మూడేళ్లుగా ఇక్కడి విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వలేని దుస్థితిలో కేసీఆర్ ఉండగా, త్వరలోనే బకాయిలు మంజూరి చేయించనున్నట్లు హామీ ఇచ్చారు. దళిత విద్యార్థులను పరాయి పిల్లలుగా చూడడం భావ్యం కాదని, గజ్వేల్ దుస్థితిని రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కెసిఆర్ కు కనువిప్పు కలిగేలా వివరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ సిడిఎఫ్ నిధులతో దళితులు, దళిత విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేసి పాప ప్రాయశ్చిత్తం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, నాయకులు సుఖేందర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త, జహీర్, సమీర్, డాక్టర్ వహీద్, గాడిపల్లి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారి శేఖర్, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## అందానికి పెరుగుతున్న ఆదరణ - చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## నాగారంలో మాయస్ మేక్ఓవర్ సెలూన్ ప్రారంభం...

**తెలంగాణవీణ, కీసర**

నగరంలో యువతి, యువకుల సౌందర్యానికి ఆదరణ పెరుగుతోందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన 'మాయాస్' మేక్ఓవర్ స్త్రీ, పురుషుల, సౌందర్య స్టూడియోను చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సౌందర్య పోషణ పట్ల స్త్రీ, పురుషుల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో సెలూన్ సౌందర్య స్టూడియోల ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. దీంతో బ్యూటీ స్టూడియోలకు ఆదరణ పెరుగుతుందనీ విస్తరిస్తోన్న కాలనీల్లో ఆదునిక సెలూన్ లకు విశేష స్పందన లభిస్తుందన్నారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు అందానికి ప్రాధాన్యత కల్పిస్తూ సెలూన్ లను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పలు రకాల వాణిజ్య సము దాయాలు విస్తరి స్తున్నాయన్నారు. కేశ సౌందర్యంతో పాటు చర్మసౌందర్యం పట్ల మోజు పెరుగుతుందన్నారు. సౌందర్య పరిరక్షణకు తీసుకోవల్సిన మెలకులపై బ్యూటీ, హేర్, లేజర్ చికిత్సలు ఆత్యాధునిక పరికాలతో అందుబాటులోకి తీసుకోచ్చినట్లు నిర్వహకులు మాయ తెలిపారు. నగరంలో నాగారంలో రెండవ బ్రాంచ్ ను ప్రారంభించామనీ, మొదటి శాఖ మహిళల కొసం ప్రత్యేకంగా ప్రారంభించగా, నాగారంలో స్త్రీ , పురుషులకు కలిపి రెండో



శాఖను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ కిషోర్ గౌడ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.










# గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చెయ్యాలి

## - సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ,





**తెలంగాణ వీణ మార్కుక్ :**


ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ అన్నారు. శుక్రవారం మర్కుక్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆమె సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ అనురాధ మాట్లాడుతూ.. ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి, ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని వారు తెలిపారు. గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ప్రజల యొక్క సాధక బాధకాలు తెలుసుకోవాలని సూచించారు. ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. నూతన చట్టాల గురించి గ్రామాలలో మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలన్నారు. సిబ్బంది యొక్క సాధక బాధలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సంబంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధులతో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి, మరియు కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించే సిబ్బంది గురించి అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఇన్స్పెక్టర్ కమలాకర్, రిజర్వ్, ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, మర్కుక్ ఎస్ఐ దామోదర్, సీసీ నితిన్ రెడ్డి, మర్కుకు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దంతేరాస్ రోజు..బంగారమే కొనాలని లేదు

## తమలపాకులతోనూ లక్ష్మీదేవినిపూజించవచ్చు

**ముంబై,అక్టోబర్25(తెలంగాణ వీణ):**

ధన్ తేరాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందరికీ ఈ పండుగ గురించి తెలుసు. ధంతేరాస్ రోజు ధన్వంతరీని పూజిస్తారు. ధన్వంతరీని పూజించడం వల్ల ఆర్థిక కష్టాలు, అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్న నమ్మకం. ఈ ధంతేరాస్ నుంచే దీపావళి పండుగ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది అక్టోబర్ 29న ధంతేరాస్ వస్తుంది. ఈ రోజున చాలా మంది బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు. బంగారం, వెండి వస్తువులు, ఆభరణాలను కొనలేని వారు కూడా ఉంటారు. అలాంటి వారు ఇప్పుడు చెప్పే వాటిని కొన్నా చాలా మంచిదని, ఆర్థికంగా బలపడతారని పండితులు చెబుతారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఇంట్లో ఎలాంటి శుభ కార్యాలను తలపెట్టినా తమల పాకులను ఉపయోగిస్తూ ఉంటారు. తమల పాకులను లక్ష్మి దేవి స్వరూపంగా కూడా భావిస్తారు. ధంతేరస్ రోజున తమల పాకులు కొని లక్ష్మి దేవికి నైవేద్యంగా పెడితే.. ఆ జగన్మాత ఆశీస్సులు లభిస్తాయని అంటారు. ఆ తర్వాత రోజు వాటిని ఓ పవిత్ర నదిలో వదిలేయడం మంచిది. అలాగే కొత్తిమీర కొని ఇంటికి తీసుకొచ్చినా కూడా చాలా మంచిది. కొత్తి మీరను కూడా సంపదకు చిహ్నంగా భావిస్తారు. కాబట్టి ఈ రోజున కొత్తిమీరను కొంటే డబ్బుకు లోటు ఉండదు. పసుపు, కుంకుమలు అమ్మవారికి ప్రీతికరంగా భావిస్తారు. కాబట్టి ధంతేరాస్ రోజున పసుపు, కుంకుమ కొని ఇంటికి తీసుకురావచ్చు. దీని వలన స్త్రీలకు వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. అదృష్టాన్ని కూడా తెచ్చిపెడుతుంది. ధంతేరస్ రోజున చీపుర్లు కొంటే చాలా మంచిది. ఎందుకంటే చీపురును లక్ష్మి దేవితో సమానంగా భావిస్తారు. ఆ రోజున చీపురు కొని ఇంటికి తీసుకొస్తే.. ఐశ్వర్యం, అదృష్టం కలిసి వస్తుందట. ఇంట్లో గొడవలు కూడా తగ్గుతాయి. పేదవారికి చీపుర్లు, చెప్పులు, గొడుగులు కొని ఇచ్చినా మంచిదే. ధంతేరాస్ రోజు ఉప్పు కొన్నా చాలా మంచిది. ఉప్పును కూడా ఎంతో పవిత్రంగా చూస్తారు. ఉప్పును లక్ష్మి దేవిగా భావిస్తారు. కాబట్టి ఈ రోజున ఉప్పును కొని ఇంటికి తీసుకొచ్చినా మంచిదే. బంగారం,వెండి ధరలు




ఆకాశాన్ని అంటుతున్న వేళ వాటిని కొనాలన్న నిబంధన ఏదీ లేదని కూడా అంటున్నారు. వ్యాపార ప్రకటనల మోజులో పడి ఇల్లు గుల్ల చేసుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

# నౌక ఢీకొనడంతో కూలిన బాల్టిమోర్ వంతెన

## రూ.840 కోట్లు చెల్లించేందుకు అంగీకారం

**న్యూయార్క్,అక్టోబర్25(తెలంగాణ వీణ):**

అమెరికాలోని బాల్టిమోర్లో నౌక ఢీకొనడంతో ఓ వంతెన కూలి పోయింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈ ఘటనపై కార్గోషిప్కు చెందిన యజమానితో రూ. 840 కోట్ల నష్టపరిహారం చెల్లింపునకు ఒప్పందం జరిగినట్లు అమెరికా న్యాయశాఖ తెలిపింది. 'ఆరుగురి ప్రాణాలు బలిగొనడంతో పాటు భారీ నష్టాన్ని కలిగించిన ఈ ఘోరమైన ఘటనకు దాదాపు ఏడు నెలల తర్వాత పరిష్కారం లభించింది. మేము ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాం. గ్రేస్ ఓషన్ ప్రైవేట్ లిమిటెడ్, సినర్జీ మెరైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా 101.1 మిలియన్ డాలర్లు (రూ. 840 కోట్లు) చెల్లించేందుకు అంగీకరించాయని న్యాయశాఖ అధికారి బెంజమిన్ మిజర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలాఉండగా.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన పునర్నిర్మాణానికి సంబంధించిన నష్టపరిహారాన్ని ఈ ఒప్పందంలో చేర్చలేదని న్యాయశాఖ వెల్లడించింది. ఇది మేరీల్యాండ్ రాష్ట్రానికి చెందిన ప్రత్యేక దావా అంశమని పేర్కొంది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఆరుగురు కార్మికుల కుటుంబాలు దాఖలు చేసిన పిటిషన్లపై వాదనలు కొనసాగుతున్నట్లు తెలిపింది. నౌక ఢీకొనడంతో పటాప్స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన విషయం తెలిసిందే. అమెరికా కాలమానం ప్రకారం.. మార్చి 25న అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ఆ సమయంలో నౌకలో భారత సిబ్బంది సైతం ఉన్నారు. అయితే, ప్రమాదానికి ముందే వారు అధికారులను అప్రమత్తం చేయడంతో వంతెనపై రాకపోకలను నిలిపివేయ గలిగారు. దీంతో భారీస్థాయి ప్రాణనష్టం తప్పిందని అప్పట్లో అధికారులు వెల్లడించారు.

# అప్పుల బాధతో టెక్కీ ఆత్మహత్య

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ వీణ):**

అప్పుల బాధతో ఓ సాఫ్ట్వేర్ ఇంజినీర్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం కోకాపేటలో చోటుచేసుకుంది. నార్సింగి ఇన్స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తణుకు పట్టణానికి చెందిన నాగ ప్రభాకర్ (27) గచ్చిబౌలిలోని హాస్టల్లో ఉంటూ కోకాపేటలోని ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కొంతకాలంగా అప్పుల్లో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో కోకాపేటలోని విరూపాక్ష మెన్స్ హాస్టల్ 7వ అంతస్తు పైనుంచి కిందికి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. నాగ ప్రభాకర్ కోకాపేటలోని ఈ హాస్టల్ భవనానికి ఎందుకు వచ్చాడో అంతుచిక్కని ప్రశ్నగా మారింది. సికింద్రాబాద్లో ఉంటున్న సోదరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హెూటళ్లకు బాంబు బెదిరింపు.. ఉలిక్కిపడ్డ తిరుపతి

**తిరుపతి (తెలంగాణ వీణ) 25 :**

తిరుపతి: తిరుపతిలో బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. స్టార్ హెూటళ్లను పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. లీలామహల్ సమీపంలోని మూడు ప్రైవేటు హెూటళ్లు, కపిలతీర్థం, అలిపిరి సమీపంలోని హెూటళ్లకు మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. నగదు ఇవ్వాలని, లేదంటే చంపుతామని, మీ హెూటళ్లలో పలుచోట్ల బాంబులు పెట్టామని హెచ్చరించినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. హెూటల్స్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడా పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించారు. బాంబు బూచీ సమాచారంతో నగర వాసులు ఉలిక్కి పడ్డారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మెయిల్ ఎవరుచేశారు, ఎక్కడి నుంచి వచ్చాయనే విషయంపై ఆరాతీస్తున్నారు. తిరుపతి విమానాశ్రయంలో స్టార్ ఎయిర్లైన్స్కు చెందిన ఎస్5-154 విమానానికి బాంబు బెదిరింపు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఆదమ్లాన్జా 333 పేరుతో ఉన్న ఎక్స్ ఖాతా నుంచి బెదిరింపు మెసేజ్ పంపినట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమై ఎయిర్?పోర్టుకు సమాచారం అందించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.









# కానుకల రూపంలో శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రూ.2,58,56,737 కోట్ల ఆదాయం

**నంద్యాల (తెలంగాణ వీణ) 25 :**

నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, పరివార దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రూ.2,58,56,737 కోట్ల నగదు ఆదాయంగా లభించిందని ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 28 రోజులులో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్టు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపులో నగదుతో పాటు 379 గ్రాముల 500 మిల్లి గ్రాములు బంగారం అలానే వెండి 8 కేజీల 30 గ్రాములు లభించగా, నగదు బంగారుతో పాటు 1093 యూఏఈ దిర్హామ్స్, 21 యుఎస్ఏ డాలర్లు, 215 మలేషియా రింగిట్స్, 10 మౌరీటియస్ రూపాయలు, కెనడా డాలర్లు 20 యుకే పౌండ్సు, మాల్దీవ్స్ రుఫీయాస్ 10,ఈరోస్ 102- సింగపూర్ డాలర్లు, 25 ఈ హుండీ లెక్కింపులో లభించాయని ఆలయ ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య ఆలయ ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరగగా లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మరి గంటల్లో పెళ్లి.. వరుడికి ఊహించని షాక్

**కర్నూలు (తెలంగాణ వీణ) 25 :**

కర్నూలు జిల్లా పత్తికొండలో కొన్ని గంటలలో జరగవలసిన పెళ్లి ఆగిపోయింది. అనంతపురంకి చెందిన నరేంద్ర కుమార్ కుమార్తె వైష్ణవికి, కృష్ణగిరి మండలం లక్కసాగరం గ్రామానికి చెందిన బజారి కుమారుడు విశ్వాసికి పెద్దలు పెళ్లి నిశ్చయించారు. తెల్లవారితే పెళ్లి, రాత్రి సంప్రదాయాల ప్రకారం చిన్నతంబులం,పెద్ద తాంబూలం కూడా చేశారు. అయితే అమ్మాయికి ఇష్టం లేకపోవడంతో నాలుగు గంటలకు గోపాల్ ప్లాజా కళ్యాణ మండపం నుండి వెళ్లిపోయింది. కొన్ని గంటలలో జరగాల్సిన పెళ్లి నిలిచిపోయింది. పెళ్లి నిలిచిపోవడంతో పెళ్లి కుమార్తె తండ్రి కన్నీరు మున్నీరయ్యారు. పత్తికొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు కళ్యాణ మండపం నుండి ఒక అబ్బాయితో వెళ్ళిపోతున్న దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. జరగాల్సిన పెళ్లి ఒక్కసారిగా నిలిచిపోవడంతో అటు పెళ్లికూతురు ,ఇటు పెళ్లి కుమారుడు బంధువులు నిరుత్సాహంగా ఉండిపోయారు. ఏమైనా ఉంటే పెళ్లికి ముందే చూసుకోవాలని ఇలా పెళ్లి ఆపడం మంచిపద్దతి అబ్బాయి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తదుపరి సీజేఐ ఆయనే

**న్యూఢిల్లీ (తెలంగాణ వీణ) 25:**

భారత తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో మొదటి ప్యూస్నే న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. చంద్రచూడ్ గతంలో జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

# భద్రాచలం రాములోరిని దర్శించుకున్న గవర్నర్

## ప్రత్యేక పూజల అనంతరం వేదాశీర్వచనం

**భద్రాచలం,అక్టోబర్25(తెలంగాణ వీణ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. ప్రధానాలయంలోని ధ్రువమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆంజనేయస్వామి, లక్ష్మి తాయారు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికారు. గవర్నర్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ ఈవో రమాదేవి అందజేశారు. అంతకుముందు గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ స్వాగతం పలికారు. గవర్నర్‌తో పాటు మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు స్వామివారిని దర్శించుకున్నారు.

# డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష

## డయేరియా అదుపులో ఉందని కలెక్టర్ల వివరణ

**అమరావతి (తెలంగాణ వీణ) 25 :**

పల్నాడు జిల్లా దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులతో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం దాచేపల్లిలో డయేరియా అదుపులోనే ఉందని మంత్రికి కలెక్టర్ చెప్పారు. కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యాధికారులు తెలిపారు. మరోవైపు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసి నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు. కాగా.. దాచేపల్లిలో నగర పంచాయతీలోని అంజనాపురం కాలనీలో డయేరియా ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వ్యాధి తీవ్రతో ఇప్పటికే ఇద్దరు మృతువాత పడగా, 16 మంది వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న పరిస్థితి. అయితే కలుషిత మంచి నీరు తాగడం వల్లే అతిసారం ప్రబలిందని అధికారులు నిర్ధారించారు. తాగునీటి పైపు లైన్లు మురుగు కాలువలో ఉండటం వల్ల నీరు కలుషితమై ఉండవచ్చని భావిస్తున్నారు. డయేరియాతో డిగ్రీ విద్యార్థి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (21), బండారు చిన వీరయ్య(63) మృతి చెందారు. వీరు ఇద్దరు మృతి చెందడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి నేతృత్వంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి డయేరియా లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్స అందజేస్తున్నారు. కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ శిరి గ్రామాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కాలనీలో పరిస్థితిని సమీక్షించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దాచేపల్లి పరిస్థితిపై ఆరా తీసిన విషయం తెలిసిందే. డయేరియాతో ఇద్దరు చనిపోయిన విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం.. డయేరియాకు కలుషిత నీరు కారణమా లేక.. వేరే కారణాలు ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే దాచేపల్లిలో పరిస్థితిని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు. బోర్లను మూసి వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలంటూ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఈరోజు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసిన నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.



**దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ**

కాగా ఉదయం మంత్రి నారాయణ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సంధ్భంగా మంత్రికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. అలాగే ఆలయ ఈవో కేఎస్ రామారావు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని , చిత్రపటాన్ని మంత్రి నారాయణకు అందించారు.

# ఈ రెండు ఉంటే.. ఉచిత గ్యాస్ సిలిండరు

**అమరావతి (తెలంగాణ వీణ) 25:**

ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్. ప్రభుత్వం దీపావళి ధమాకా వార్త చెప్పింది. ఈ నెల 29 నుంచి ఉచిత గ్యాస్ పథకం బుకింగ్స్ ప్రారంభమవుతందన్నారు ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్. ఈనెల 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకోవచ్చని అన్నారు. గ్యాస్ కనెక్షన్ ఉండి తెల్ల రేషన్ కార్డు, ఆధార్ ఉన్నవాళ్లు ఈ పథకానికి అర్హులని అన్నారు. అర్హత ఉన్న ప్రతీ కుటుంబం అక్టోబర్ 31 నుంచి మార్చ్ 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకోవచ్చని చెప్పారు. గ్యాస్ సిలిండర్ అందిన వెంటనే మీరు డబ్బు చెల్లిస్తే 48 గంటల్లో ప్రభుత్వం తిరిగి డీబీటీ ద్వారా నగదు వెనక్కి ఇచ్చేస్తుందన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే 1967 కు కాల్ చేసి సేవలు పొందొచ్చని మంత్రి చెప్పారు. వీలైనంత ఎక్కువ మందికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని.. ప్రస్తుతం 1.47 కోట్లు వైట్ రేషన్ కార్డ్స్ ఉన్నట్లు వెల్లడించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. అధికారంలోకి వస్తే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఉస్తామని కూటమి హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు ఆ పథకాన్ని అమలుచేస్తూ చంద్రబాబు సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ దీపావళి నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. అర్హులైన వారందరికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుంది. ఈ పథకానికి ఏడాదికి 2వేల 684 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# ఆదిత్య థాకరేపై మిలింద్ దేవ్‌రా

**మహారాష్ట్ర (తెలంగాణ వీణ) అక్టోబర్ 25 :**

మహారాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే తనయుడు ఆదిత్య థాకరేపై రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవ్‌రాను బరిలో దించాలని సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన పార్టీ నిర్ణయించింది. ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన పార్టీ అభ్యర్థిగా ఆదిత్య థాకరే నామినేషన్ దాఖలు చేసిన మరుసటి రోజే ఏక్‌నాథ్ షిండే పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. మిలింద్ దేవ్‌రా దక్షిణ ముంబై నుంచి ఇప్పటికే మూడు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏక్‌నాథ్ షిండే వర్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాధ్యతలను మిలింద్ దేవ్‌రాకు అప్పగించారు. అక్కడ ఆయన సమర్థంగా పనిచేయడంతో వర్లి ఆదిత్య థాకరే సొంత నియోజకవర్గం అయినప్పటికీ అక్కడ ఉద్ధవ్ థాకరే వర్గం శివసేనకు కేవలం 6,500 మెజారిటీ మాత్రమే వచ్చింది. ఇప్పుడు వర్లీలో ఆదిత్య థాకరే, మిలింద్ దేవ్‌రా మధ్య మాత్రమే పోటీలేదు. అక్కడ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన కూడా నియోజకవర్గంపై పట్టున్న సందీప్ దేశ్‌పాండేను బరిలో దించింది. కాగా ఆదిత్య థాకరే గురువారం వర్లి అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి కూడా వర్లి ప్రజలు కచ్చితంగా తననే గెలిపిస్తారని ధీమా వ్యక్తంచేశారు. మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికల్లో అధికార మహాయుతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీల మధ్యనే ప్రధాన పోటీ ఉండనుంది.

# అమ్మాయి పిలిచిందని వెళ్లి.. బుక్కాయ్యాడు..!

**ఉత్తర్ ప్రదేశ్: (తెలంగాణ వీణ) అక్టోబర్ 25 :**

ఉత్తర్ ప్రదేశ్‌లో తాజాగా అలాంటి నయా మోసమే ఒకటి వెలుగులోకి వచ్చింది. డేటింగ్ పేరుతో తీసుకెళ్లిన ఓ యువతి ఇచ్చిన షాక్‌కు యువకుడు కంగు తిన్నాడు. ఢిల్లీ చెందిన ఓ యువకుడు ఉత్తర్ ప్రదేశ్ ఘజియాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే అక్టోబర్ 21న అతనికి ఓ యువతి నుంచి వాట్సాప్ సందేశం వచ్చింది. దానికి అతను స్పందించడంతో ఇద్దరి మధ్య మాటమాట కలిసింది. అమ్మాయి కొంచెం రొమాంటిక్‌గా మాట్లాడడంతో అబ్బాయి ఆమె వలలో పడిపోయాడు. మంచిగా మాట్లాడిన యువతి ఇద్దరం కలుద్దామని కోరింది. అతన్ని కౌశాంబి మెట్రో స్టేషన్ వద్ద రమ్మని చెప్పింది. దీంతో యువకుడు అందంగా తయారయ్యి అక్కడి చేరుకున్నాడు. కాసేపటికి యువతీ వచ్చింది. అనంతరం హొటల్‌కు వెళ్దామని అమ్మాయి చెప్పగా యువకుడు సైతం సరే అన్నాడు. అనంతరం ఇద్దరూ కలిసి కౌశాంబి హొటల్‌లోని మొదటి అంతస్తులో ఉన్న టైగర్ కేఫ్‌కు చేరుకున్నారు. అయితే అక్కడి వాతావరణం మొత్తం అనుమానాస్పదంగా ఉన్నట్లు యువకుడికి అర్థమైంది. హొటల్‌కు సైన్ బోర్డు లేదు, ఆన్ లైన్‌లో వెతికినా కేఫ్ పేరు ఎక్కడా కనిపించలేదు. దీంతో వెంటనే అతను స్నేహితుడికి తన లైవ్ లొకేషన్ షేర్ చేశాడు. తనకు ఏదో అనుమానంగా ఉందని, తనను కిడ్నాప్ చేసే అవకాశం ఉందని మెసేజ్ చేశాడు. అయితే అమ్మాయి ఓ కూల్ డ్రింక్ ఆర్డర్ చేసింది. ఇద్దరూ కాసేపు మాట్లాడుకున్న తర్వాత బయలుదేరే సమయంలో బిల్ వచ్చింది. అది చూసి యువకుడు ఒక్కసారిగా షాక్ అయ్యాడు. రూ.16,400 కట్టాలని హొటల్ సిబ్బంది చెప్పడంతో అయోమయానికి గురయ్యాడు. దీంతో హొటల్ సిబ్బందిని గట్టిగా నిలదీశాడు. యువకుడిని బలవంతంగా ఆపిన హొటల్ సిబ్బంది అతడు బయటకు వెళ్లేందుకు నిరాకరించారు. రూ.50వేలు కడితేనే వదులుతామంటూ బెదిరింపులకు దిగారు. దీంతో విషయాన్ని తన స్నేహితుడికి చెప్పాడు. అతను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా బాధితుడి వద్దకు వారు చేరుకున్నారు. దీంతో డేటింగ్ యాప్స్ ముఠా గుట్టురట్టు అయ్యింది. యువకుడు జరిగిన విషయాన్ని చెప్పగా పోలీసులు హొటల్‌లో తనిఖీలు చేపట్టారు. వారి ఫోన్లను చెక్ చేయగా నలుగురు అమ్మాయిలు వివిధ డేటింగ్ యాప్స్‌లో వివిధ పేర్లతో ఖాతాలు కలిగి ఉన్నట్లు గుర్తించారు. యువకులకు వల పన్ని వారిని హొటల్‌కు తీసుకువచ్చి డబ్బులు దండుకుంటున్నట్లు గుర్తించారు. వెంటనే ఐదుగురు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆన్ లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో పరిచమయ్యే అమ్మాయిలు, అబ్బాయిల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.








# భౌ బోయ్ వీధి కుక్కలు...

## -ఈసీ నగర్లో వీధి కుక్కల స్వైర విహారం-ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వీధి కుక్కలు

## -భయభ్రాంతుల్లో కాలనీవాసులు ..- అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి ....

**తెలంగాణవీణ , కాప్రా )**

బాబోయ్ వీధి కుక్కలు... కాలనీల్లో కుక్కలను చూస్తేనే జంకే పరిస్థితులు నెలకొన్నాయి. ఏ మూల నుంచి వచ్చి దాడి చేస్తాయో తెలియని పరిస్థితి... నడిచి వెళ్లాలంటేనే భయపడాల్సి వస్తోంది. ఇది ఎక్కడో మారు మూల ప్రాంతాల్లో కాదు .. మహానగరంలోనే నిత్యం ఎదో ఒక చోట వీధి కుక్కల భారిన పడి గాయాల పాలవుతూ ఆసుపత్రుల్లో చేరుతున్న సంఘటనలు వెలుగుచుస్తున్నాయి. ఇలా వీధి కుక్కలు రెచ్చిపోయి కరుస్తుంటే అధికార యంత్రాంగం నియంత్రణా చర్యలు తీసుకుంటున్న దఖలాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నగర శివారులోని జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో వీధికుక్కల దాడిలో రెండేళ్ల బాలుడి మృతి చెందాడు. ఇటీవల వీధి కుక్కల దాడులు పెరిగిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఎవరిపై పడితే వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. ఈ క్రమం లోనే



దాడి చేశాయన్నారు. రోజా రాణి






వీధుల్లోకి వచ్చేందుకే జనం జంకుతున్నారంటే.. పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.తాజాగా కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ ఈసీనగర్ లో మహిళా జర్నలిస్టు రోజా రాణి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి చర్లపల్లి ఈసీ నగర్ లో నివాసముంటున్న ధరణి తెలుగు దినపత్రిక ఎడిటర్ జి రోజా రాణి పై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. తన ఇంటి కాంపౌండ్ లో పనిచేసుకుంటున్న రోజా రాణి పై ఇంటి లోపలికి చొరబడి శరీరంపై దాదాపు 17 చోట్ల వీధి కుక్క ఇష్టానుసారంగా రక్కి రక్తం కారేలా గాయపర్చాయి వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించారు కాప్రా , ఏఎస్ రావుగనగర్, నాగార్జునాగర్, చక్రిపురం, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని కాలనీవాసులు పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించున్న దఖాలాలు లేవని స్థానికులు విమర్శిస్తున్నారు. కాలనీల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కంటికి కనిపిస్తే చాలు మీద పడి రక్కేస్తున్నాయి. కుక్కల దాడిలో చిన్న పిల్లలు, మహిళలు , వచ్చిపోయే వారిపై దాడులు చేస్తూ గాయపరుస్తునే ఉన్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి బెల్దీ అశోక్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వి శ్రీనివాస్, నాయకులు వెంకట్, ఆర్ నర్సింగ్, అక్బర్, శనిగరం అశోక్, టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు పటేల్ నరసింహ, సీనియర్ జర్నలిస్టులు కీర్తి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, డి కిరణ్ కుమార్ రావు, డి శ్రీనివాస్, రామచంద్ర మూర్తి టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు తదితరులు పరామర్శించి మనో ధైర్యం అందించారు.

### అధికారులు మేల్కోవాలి..

వీధి కుక్కల నియంత్రణ, కుక్కలతో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కాలనీవాసులు కోరుతున్నారు. బాటసారులను, చిన్నారులను, మహిళలను కరుస్తూ స్వైరవిహారం చేస్తుండడంతో ప్రజలంతా ఆందోళన చెందుతున్నారు.

### వీధి కుక్కల బారీ నుంచి కాపాడాలి

### – డాక్టర్ అనురాధ



చర్లపల్లి పరిసర ప్రాంతాల్లో వీధికుక్కల దాడులు పెరగిపోతున్నాయనీ ఇటీవల ఇలాంటి కేసులే అధికంగా వస్తున్నాయని డాక్టర్ అనురాధ తెలిపారు. కుక్కకాటుతో ప్రాణంతకమైన రాబీస్ వ్యాధి సంక్రమించే అవకాశాలున్నాయనీ ఈ వ్యాధి సోకడంతో వ్యక్తికి డయేరియా. వాంతులు రావటం , వైరస్ మెదడులోకి చేరడంతో నీటిని చూడగానే భయపడే అవకాశాలున్నాయ న్నీ ఫిట్స్ వచ్చే ప్రమాధముందన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల బారీ నుంచి కాలనీవాసులు కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాప్రాలో పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ డ్రైవ్....

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు శానిటేషన్ అధికారి సుదర్శన్ తెలిపారు. పరిసరాల పరిశభ్రతపై రాత్రి వేళ్లలో చిరువ్యాపారులకు అవగాహన కల్పించి చెత్త చెదారం పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్లపై చెత్త వేస్తే జరిమాన విధిస్తున్నామనీ రాత్రివేళలో రోడ్లపై చిరు వ్యాపారం చేసుకునే వారే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారిశుద్యవిబాగం సిబ్బందితో కలసి కాప్రా సర్కిల్ ఆఫీస్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. , ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న తోపుడుబండ్లను, ఫాస్టుఫుడ్ సెంటర్ లను, తనిఖీచేసి నిబందనలను ఉల్లంఘించి చేతబుట్టలు ఏర్పాటు చేయకుండా రోడ్లపైనే వేసే వారిని గుర్తించి జరిమాన విధిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఇంటి నుండి, వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తను జి హెచ్ ఎం సి స్వచ్ఛ ఆటోలకే ఇవ్వాలని రోడ్లపై , బహిరంగా ప్రదేశాల్లో వేయకుండా క్లీన్ గా ఉంచుకుని పరిశుభ్రతతో కాప్రా సర్కిల్ ను నంబర్ వన్ గా ఉంచాలని కోరారు.





# మేమే పేదల ఇళ్లకు భూమిని దానం చేసాం

## మాపై తప్పుడు ఆరోపణలు సరికాదు

## హాజి బేగం వారసుడు మాజిద్ షరీఫ్

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి...**

మాకు వారసత్వంగా వచ్చిన భూమిలో పేదల ఇళ్ల కోసం ఉచితంగా అందజేసాం. మాపై మల్కాజ్గిరి మున్సిపల్ మాజీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వారసులు తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని అత్తాపూర్కు చెందిన హాజిబేగం వారసుడు మాజిద్ షరీఫ్ అన్నారు. మౌలాలి డివిజన్ ఆర్టిసి కాలనీలో ఏర్పాటు చేసిన శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాకు వారసత్వంగా వచ్చిన భూమిలో పేదలకు ఇళ్ళు స్థలాల కోసం పిల్లి నర్సింగ్ రావు నగర్ కాలనీలో నాలుగు ఎకరాల భూముని ఉచితంగా ఇచ్చారన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ మాజీ చైర్మన్. మా భూముల విషయాన్ని పెద్ద అంశంగా చూపించాలనే తలంపుతో పోలీసులు, రాజకీయ నాయకులు మా వెనక ఉన్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తమపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుమలనగర్ లోని 398, 399, 409, 410 సర్వే నంబర్ లలోని మాకు వారసత్వంగా వచ్చిన ఆస్తిపై కన్నేసిన సూర్యనారాయణ రెడ్డి, ఆయన వారసులు మాపై తప్పుడు ప్రచారాలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా గురువారం సూర్యనారాయణ రెడ్డి కుమారులు రాకేష్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తమ అనుచరులతో ప్రహరి గోడను కూల్చారన్నారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. వారిపై మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 824/2024, %ఖ/ం 329(4), 324(4), 351(2) తీ/ష% 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. మాపై ఆరోపణలు చేసిన వారి వద్ద ఎమున్నా కోర్టు ద్వారా తేల్చుకోవాలన్నారు



# గుండంపల్లిలో మంత్రి సీతక్క పర్యటన

## శివాలయంలో పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క..

**తెలంగాణవీణ, గుండంపల్లి :**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం గుండంపల్లి లో పండిట్ భాను ప్రసాద్ శాస్త్రి వేదమంత్రాల మంత్రోత్సరణ వారి దివ్య కరకరములచే పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శనం పొందిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క... ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు కాకతీయుల నాటి 12వ శతాబ్దంలో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర స్వామి శివాలయం శిథిలవస్థలో ఉంది మహాశివరాత్రి రోజున స్వామివారికి అభిషేకాలు నిర్వహించి కళ్యాణ ఘట్టం నిర్వహిస్తారు పర్వదిన సందర్భంగా చుట్టూ నలుమూలల గుండంపల్లి, తిమ్మపురం, కోనాపురం, ఓటాయి , పొగుళ్ల పల్లి, ఎదుల్లపల్లి రాంపూర్ కొత్తగూడ, మేడపల్లి, అశోకనగర్ నర్సంపేట వరంగల్ పలు పట్టణ గ్రామాల నుండి ఇక్కడ భక్తులు పోటెత్తుతారు భక్తులకు మౌలికమైన వసతులు ఆలయ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కావాలని మంత్రి డాక్టర్ సీతక్కకు వినతి పత్రం అందజేసిన గుండంపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# కాశ్మీర్ మారథాన్ పూర్తి చేసిన ఇన్స్పెక్టర్ దుబ్బ కిషన్...

**తెలంగాణ వీణ/నాచారం:**

కాశ్మీర్, శ్రీనగర్ లో నిర్వహించిన ఫుల్ మారథాన్ (42.195 కి. మి )పరుగు ను దుబ్బ కిషన్ 4 గ%శీ%,,57 నిముషాలలో పూర్తిచేశాడు. అక్టోబర్ 20న కాశ్మీర్ లో ఫుల్ మారథాన్ నిర్వహించారు. వృత్తి రీత్యా కిషన్ తన పోలీస్ ఉద్యోగంలో ఎంతో బిజీగా ఉండి కూడా ఫుల్ మారతానులను పూర్తి చేయడం పట్ల కుటుంబ సభ్యులు,బంధువులు,స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగంలో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న దుబ్బ కిషన్ ఫుల్ మారథాన్ పూర్తిచేయడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.




# ఐఏఎస్ అమేయకుమార్ భూమాయ

## వరుసగా మూడోరోజు ఇడి ముందు హాజరు

**హైదరాబాద్,అక్టోబర్25(తెలంగాణ వీణ):**

మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్పై మరో భూ కుంభ కోణం ఫిర్యాదు తెర పైకి వచ్చింది. దాదాపు రూ. 1000 కోట్ల విలువ చేసే భూమిని అమోయ్ కుమార్ మాయం చేశారని బాధితులు ఫిర్యాదు చేశారు. 840 మంది ఎ÷-లాట్ ఓనర్స్ను అమాయకుమార్ తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని మోసం చేశాడన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఎ÷-లాట్ ఓనర్ల పేర్లు ఉన్నప్పటికీ ఇతరుల పేర్ల మీద అక్రమంగా ధరణిలో చేర్చి భూములను ఇతరులకు బదులాయించినట్టు ఇడికి ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని ఇప్పటికే కోర్టులో పోరాటం చేస్తున్నామన్నారు. మూడోరోజు విచారణలో ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్పై ఇడి ప్రశ్నల వర్షం కురిపిచింది. శుక్రవారం కూడా ఉదయం 9 గంటలకు ఇడి కార్యాలయానికి హాజరైన అమోయ్కుమార్ను ఇడి అధికారులు ప్రశ్నించారు. దాదాపు 8 గంటల పాటు అమోయ్ కుమార్ని ఇడి అధికారులు విచారించారు. మహేశ్వరం మండలం నాగారంలోని సర్వే నెంబర్ 181,182 భూములపై విచారణ చేపట్టినట్టు తెలుస్తోంది. సుమారు 70 ఎకరాల భూదాన్ భూములు అన్యాక్రాంతంపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు గతంలో కలెక్టర్ గా పని చేసిన సమయంలో విలువైన ప్రభుత్వ భూములతోపాటు, భూదాన్ భూములను గత ప్రభుత్వ నాయకులను అడ్డం పెట్టుకొని అతి తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారని అమోయ్ కుమార్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాగే ఆయా జిల్లాలలోని రైతులను బెదిరించి వారి భూములను బలవంతంగా లాక్కున్నారని పలువురు రైతులు రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇడి రంగంలోకి దిగి విచారణకు రావాలని నోటీసులు జారీ చేసింది. గత రెండు రోజులుగా ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘ విచారణ జరిపి అమోయ్ వాంగ్మూలాన్ని అధికారులు రికార్డ్ చేశారు. ఈ క్రమంలోనే శుక్రవారం కూడా అమోయ్ కుమార్ నుండి మరింత సమాచారం రాబట్టినట్టు తెలుస్తోంది.



## సినిమా చూసి నటుడిని కొట్టిన మహిళ

శఅంజన్ రామచంద్ర, శ్రావణి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం చిత్రం లవ్ రెడ్డి . గత వారం థియేటర్లలోకి వచ్చి మంచి ప్రేక్షకుల నుంచి సూపర్ పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ముఖ్యంగా సినిమాలో హరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, క్లైమాక్స్ మూవీ చూసిన ప్రతి ప్రేక్షకుడిని బాగా ఆకట్టుకున్నాయి. అయితే సినిమాకు అనుకున్నంత బజ్, ఓపెనింగ్స్ అభించకపోవడంతో బ్లాక్ బస్టర్ బట్ ఫెయిల్యర్ మీట్ అని ఈవెంట్ పెట్టి టాలీవుడ్‌లో హాట్ టాపిక్ అయ్యారు. సినిమా బావుందని చూసిన వారంతా చెబుతున్నారని కానీ ప్రేక్షకులను రీచ్ కావట్లేదంటూ తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ పెయుల్యర్ ఈవెంట్ వార్త, టీమ్ అవేదన కాస్త వైరల్ అవడం.. ఈ విషయం మన రెబల్ స్టార్ ప్రభాస్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించి తన సోషల్ మీడియాలో లవ్ రెడ్డి సినిమా రివ్యూస్ వింటున్నాను ఆల్ ది బెస్ట్ మేకర్స్ అని పోస్టు పెట్టడంతో సినిమాకు కాస్త మైలేజ్ కూడా దొరికింది. దీంతో సినిమా గురించి కొద్ది మందికి తెలిసి యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియెన్స్ ఇప్పుడిప్పుడే లవ్‌రెడ్డి సినిమాను ఆదరిస్తున్నారు. ఈక్రమంలో లవ్ రెడ్డి సినిమాలో నటించిన నటులంతా సినిమా ఆడుతున్న థియేటర్లకు వెళ్లి స్వయంగా ప్రేక్షకుల స్పందనను తెలుసుకుంటున్నారు. ఈక్రమంలో థియేటర్స్ విజిట్‌కు హైదరాబాద్ నిజాంపేట జీపీఆర్ మాల్‌కు వెళ్లగా అక్కడ సినిమా క్లైమాక్స్ రన్ అవుతుంది.

## 15 ఏళ్లకే హీరోయిన్ ఎంట్రీ

### మొదటి సినిమానే ఓ సెన్సేషన్

సినీరంగుల ప్రపంచంలోకి బాలనటిగా అడుగుపెట్టి ఆ తర్వాత టాప్ హీరోయిన్ గా ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. హిందీలో అనేక చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా మెరిసిన ఈ బ్యూటీ.. ఆ తర్వాత కథానాయికగా తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇంకేముంది తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ మంచి పాపులారిటిని సంపాదించుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆ హీరోయిన్ చాలా స్పెషల్.. చైల్డ్ ఆర్టిస్టుగా తన నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆ తర్వాత కథానాయికగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అందం, అభినయంతో తొలి సినిమాతోనే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అయ్యింది. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ ఆ తర్వాత మాత్రం ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదు. దీంతో తెలుగులో ఆఫర్స్ తగ్గిపోయాయి. 15 ఏళ్లకే చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా మెరిసిన ఆ తార ఎవరో తెలుసా.. తనే హన్సిక మోత్వాని. అల్లు అర్జున్ నటించిన దేశ ముదురు సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఒక్కసారిగా హన్సిక పేరు మారుమోగింది. ఆ తర్వాత బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంది. స్టార్ స్టేటస్ రాకపోయినా జనం గుండెల్లో స్థానం సంపాదించుకుంది హన్సిక. ఆమె నటనకు టాలీవుడ్ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. టాలీవుడ్, కోలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన ఈ ముద్దుగుమ్మ పలు హిట్ చిత్రాల్లో నటించింది. కానీ కొన్నాళ్లుగా ఈ బ్యూటీకి తెలుగులో ఆఫర్స్ రాలేదు. దీంతో కేవలం ఓటీటీలో పలు వెబ్ సిరీస్ చేస్తూ బిజీగా ఉంటుంది. కెరీర్ మధ్యలోనే తన స్నేహితుడి సోహైల్ ఖతురియాను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న హన్సిక..సొంతంగా యూట్యూబ్ ఛానెల్ కూడా స్టార్ట్ చేసింది.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తాజా ఫోటోలను, అభిమానులతో పంచుకుంటుంది. మె షేర్ చేసిన కొన్ని ఫోటోలు వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత హన్సిక తన లుక్‌ను పూర్తిగా మార్చుకుని మరింత అందంగా మారింది. గతంలో హన్సిక గురించి అనేక విమర్శలు వచ్చాయి. హన్సిక హార్మోజ్ ఇంజక్షన్ వేసుకుందని జోరుగా వార్తలు వచ్చాయి. కానీ వాటిపై క్లారిటీ ఇచ్చింది. నాపై వచ్చిన ఆరోపణలు నన్ను చాలా బాధించాయని హన్సిక తెలిపింది.

## రెండు సినిమాలతో ఉన్నదంతా పోగొట్టుకున్నాడు

బాలీవుడ్ ఇండస్ట్రీలోని టాప్ సెలబ్రెటీలలో కపిల్ శర్మ ఒకరు. కపిల్ శర్మ టీవీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన షో. గత దశాబ్దానికి పైగా టీవీలో కామెడీ షోను హోస్ట్ చేస్తూ జనాలకు దగ్గరయ్యాడు కపిల్ శర్మ. అంతకుముందు అతడు స్టాండమ్ కమెడియన్. ప్రస్తుతం ఈ టాక్ షో ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం అవుతుంది. కపిల్ శర్మ టీవీ పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకునే నటుడిగా కూడా పేరు పొందాడు. బుల్లితెర ద్వారా వందల కోట్లు సంపాదించిన కపిల్ శర్మ సినిమాల్లోకి వెళ్లి మొత్తం పోగొట్టుకున్నాడట. 'ఫీల్ ఇట్ ఇన్ యువర్ సోల్' పేరుతో యూట్యూబ్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న కపిల్ శర్మ.. క్కడ తన జీవితంలో జరిగిన చేదు సంఘటనల గురించి అనేక విషయాలను పంచుకున్నాడు. అలాగే తన జీవితంలో వచ్చిన పాత రోజులను గుర్తు చేసుకున్నారు. "నేను కేవలం 1200 రూపాయలు జేబులో పెట్టుకుని ముంబైకి వచ్చాను. చాలా రోజులు నేను ఒక్క పూట కూడా తినడానికి ఇబ్బంది పడ్డాను. ఆ తర్వాత కపిల్ శర్మ షో ద్వారా సక్సెస్ అయ్యాను. అప్పుడు నా దగ్గర చాలా డబ్బు ఉంది, ఇంత డబ్బు ఉంటే నేను సినిమా నిర్మాతగా మారొచ్చు అని భావించి రెండు సినిమాలు చేశాను. కానీ డబ్బుంటే నిర్మాత కాలేరని ఆ తర్వాత అర్థమైంది. నిర్మాతగా మారాలంటే భిన్నమైన ఆలోచన, ఫ్యాషన్, నాలెడ్జ్ ఉండాలని అర్థమైంది. నా దగ్గర ఉన్న డబ్బు మొత్తం పెట్టి సినిమా చేశాను. కానీ ఆ సినిమాలు సక్సెస్ కాలేదు. దీంతో నా దగ్గరున్న డబ్బు మొత్తం పోయింది. నా బ్యాంక్ అకౌంట్ జీరో అయ్యింది. నేను సంపాదించిన డబ్బంతా పోగొట్టుకున్నాను. దీంతో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను. ఆ తర్వాత నా ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది. నా కష్ట సమయంలో నా భార్య గిన్నీ నాకు చాలా సహాయం చేసింది. డబ్బు పోవడంతో పాటు మరికొన్ని విషయాలు కూడా నన్ను డిప్రెషన్‌కు గురి చేశాయి. జరిగినదంతా మంచి కోసమే, నేను దాని నుండి గొప్ప పాఠాలు నేర్చుకున్నాను. ఇప్పుడు మళ్లీ సరైన దారిలోకి వచ్చాను" అని చెప్పుకొచ్చారు. టీవీ ప్రపంచంలోని ప్రముఖ తార రూపాలి గంగూలీని కపిల్ శర్మ అధిగమించి అత్యంత ధనిక టీవీ స్టార్‌గా అవతరించాడు. ఆయన ఆస్తి విలువ 300 కోట్లకు పైగానే ఉంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో' ప్రసారమవుతోంది.



# చిరంజీవికి అక్కినేని నాగార్జున ఆహ్వానం

## అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం

మెగాస్టార్ చిరంజీవి అక్కినేని జాతీయ అవార్డుకు ఎంపికయ్యారని తెలిసిందే. అక్టోబర్ 28న అవార్డు ప్రదాన కార్యక్రమం జరుగనుంది. 2024 కార్యక్రమానికి ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవికి ఆహ్వానం అందించాడు అక్కినేని నాగార్జున. చిరంజీవిని కలిసి అవార్డ్ సెర్మనీకి రావాల్సిందిగా ఆహ్వానపత్రికను అందించాడు నాగార్జున. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్కే సినీ ప్లెక్స్‌లో ఏఎన్నార్ శత జయంతి వేడుకలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి నాగార్జునతో పాటు కుటుంబ సభ్యులు, ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. రెండేళ్లకోసారి ఏఎన్నార్ అవార్డులు ఇస్తున్నామని.. ఈ సారి చిరంజీవికి ఇవ్వాలని నిర్ణయించుకున్నామని చెప్పాడు.



## 42 ఏళ్ల అమ్మాయితో అభిషేక్ బచ్చన్ ప్రేమకలాపం..!

బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వీరిద్దరి విడాకుల గురించే చర్చ నడుస్తుంది. మరోవైపు నటి నిమ్రత్ కౌర్ తో అభిషేక్ డేటింగ్ అంటూ మరో చర్చ తెరపైకి వచ్చింది. అయితే ఇది కేవలం రూమర్స్ మాత్రమే. ఇప్పటివరకు దీనిపై అభిషేక్, ఐశ్వర్య స్పందించలేదు. నిమ్రత్ పేరు అభిషేక్‌తో కలిపి చర్చనీయాంశం కావడంతో ఆమె గురించి చాలా విషయాలు తెలుసుకోవాలని అభిమానులు గూగుల్లో తెగ సెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఎవరు.. ? బ్యాక్ గ్రౌండ్ ఏంటీ అనే విషయాలపై చర్చ నడుస్తోంది. ఇక నిమ్రత్ కూడా 42 ఏళ్ల వయసులో కూడా ఒంటరిగానే ఉంది. నిమ్రత్ కౌర్ తండ్రిని కశ్మీర్‌లో తిరుగుబాటుదారులు హతమార్చారు. ఈ సంఘటన తర్వాత నిమ్రత్ కుటుంబ జీవితం పూర్తిగా మారిపోయింది. ఘటన అనంతరం నటి కుటుంబంతో సహా ఢిల్లీకి వచ్చింది. ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన నిమ్రత్ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ ప్రారంభించిన తర్వాత, నిమ్రత్‌కు చాలా ప్రకటనలలో నటించే అవకాశం వచ్చింది. నిమ్రత్ 2006లో విడుదలైన వన్ నైట్ విత్ ది కింగ్ చిత్రంలో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. కానీ 2012లో విడుదలైన 'పెడ్లర్స్' సినిమా ఈ నటికి పాపులారిటీని తెచ్చిపెట్టింది. ఎన్నో సినిమాల్లో నటించిన ఈ భామకు 'లంచ్‌బాక్స్' సినిమాతో మరింత గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత అభిషేక్ బచ్చన్‌తో కలిసి 'దసవి' సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. సినిమాలో అభిషేక్ భార్య పాత్రలో నిమ్రత్ నటించింది. అప్పటి నుంచే వీరిద్దరీ మధ్య రిలేషన్ మొదలైనట్టు టాక్.

## నా విలువను పెంచదు..

### పీఆర్ ఏజెన్సీపై సాయి పల్లవి కామెంట్స్

ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written